# పకడ్బందీగా ఎన్నికల నిర్వహణకు జిల్లా యంత్రాంగం సంసిద్ధంగా ఉంది

## జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

## స్థానిక సంస్థల ఎన్నికల పై పత్రిక సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్




పెద్దపల్లి, సెప్టెంబర్–30:(తెలంగాణనేత్రం):
పెద్దపల్లి జిల్లాలో స్థానిక సంస్థలు (గ్రామ పంచాయతీలు, ఎంపిటిసి, జడ్పిటిసి) ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం సంసిద్ధంగా ఉందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ పై పత్రికా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, రాష్ట్రంలో ఎంపీటీసీ జడ్పిటిసి స్థానిక సంస్థలను రెండు విడతలలో మరియు గ్రామ పంచాయతీ ఎన్నికలు రెండు విడతలలో నిర్వహించేందుకు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ షెడ్యూల్ విడుదల చేసిందని , అదే ప్రకారం పెద్దపల్లి జిల్లాలో ఎన్నికలు జరుగుతాయని అన్నారు. జిల్లాలో ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైనందున గ్రామీణ ప్రాంతాల్లో ఎం.సి.సి కోడ్ అమలు కావడం జరుగుతుందని అన్నారు.పెద్దపల్లి జిల్లాలో మొత్తం 13 మండలాల్లో 263 గ్రామ పంచాయతీలు, 2432 వార్డులు, జిల్లా వ్యాప్తంగా 2432 గ్రామ పంచాయతీ పోలింగ్ స్టేషన్లు, 273 పోలింగ్ లోకేషన్స్ ఏర్పాటు చేశారని తెలిపారు.ఓటర్ల వివరాల ప్రకారం పురుషులు 198728, మహిళలు 205439, ఇతరులు 14 మంది కలిపి మొత్తం 404181 మందికి ఓటు ఇవ్వడానికి అవకాశం ఉందని, ప్రతి విడతలో మండల వారీగా గ్రూప్ పంచాయతీ, ఎంపీటీసీ, జెడ్‌పీటీసీ ఎన్నికల షెడ్యూల్ కు అనుగుణంగా నామినేషన్, పరిశీలన, పోలింగ్ తేదీలు నిర్ణయించామని అన్నారు. స్థానిక సంస్థ ఎన్నికలకు సరిపడా ఏర్పాట్లు, ఇంచార్జి నియామకాలు, బ్యాలట్ బాక్స్‌లు, పోలింగ్ బూత్‌లు, పార్టీ ప్రతినిధులతో సంప్రదింపులు, షెడ్యూల్ వివరాల అనుసరణ తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. అన్ని పార్టీల ప్రతినిధులు, ఎన్నికల అధికారులతో పాటు స్థానిక నాయకులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఎన్నికలు పారదర్శకంగా, నియమాల ప్రకారం ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు జిల్లా ఎన్నికల యంత్రాంగం సన్నద్ధంగా ఉందని అన్నారుపోలింగ్ కేంద్రాలను పంచాయతీ కార్యదర్శులు పరిశీలించి ఎన్నికల నిర్వహణకు అవసరమైన వసతులు ఉన్నాయో లేదో చెక్ చేస్తున్నారని, పోలింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్ ద్వారా విధులు కేటాయిస్తామని అన్నారు.మండల కేంద్రాలలో నామినేషన్ స్వీకరణ కోసం అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. నామినేషన్ల స్క్రూటినీ , ఉపసంహరణ, గుర్తుల కేటాయింపు ప్రక్రియ పై సిబ్బందికి శిక్షణ అందిస్తామని తెలిపారు. పోలింగ్ రోజు పాటించాల్సిన నిబంధనల, విధుల పై అధికారులకు ముందుగానే సమగ్ర అవగాహన కలిగి ఉండాలని అన్నారు. పోటీలో ఉండే అభ్యర్థులు ఫైనల్ అయిన తర్వాత బ్యాలెట్ పేపర్ల ముద్రణ పర్యవేక్షణకు ప్రత్యేక అధికారులను నియమించాలని కలెక్టర్ ఆదేశించారు. ఎన్నికల నిర్వహణకు అవసరమైన వాహనాలను ముందుగానే సిద్ధం చేసుకుంటున్నట్లు అన్నారు.
డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల వద్ద అవసరమైన ఏర్పాట్లు చేసేందుకు ఒక నోడల్ అధికారి నియమించాలని అన్నారు. జిల్లాలో ఎక్కడ కూడా రి -పోల్ జరగకుండా పటిష్ట ఏర్పాట్లు చేస్తున్నామనిఅన్నారు. అనంతరం పాత్రికేయులకు ఉన్న వివిధ సందేహాలను కలెక్టర్ నివృత్తి చేశారు. ఈ సమావేశములో నరేందర్, సీఈఓ జడ్పీ మరియు వీర బుచ్చయ్య, %ణూా% పాల్గొన్నారు.

# శేష జీవితం కుటుంబంతో ఆనందంగా గడపాలి

## అదనపు డీసీపీ శ్రీనివాస్



గోదావరిఖని, సెప్టెంబర్ 30 (తెలంగాణనేత్రం):
పోలీస్ శాఖలో సుదీర్ఘకాలం పాటు విధులు నిర్వర్తించి పదవీ విరమణ పొందిన అధికారులను రామగుండం పోలీస్ కమీషనరేట్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా అడిషనల్ డీసీపీ (అడ్మిన్) శ్రీనివాస్ పదవీ విరమణ పొందిన నలుగురు పోలీసు అధికారులను కుటుంబ సభ్యులతో కలిసి శాలువాలు, పూలమాలతో సత్కరించి జ్ఞాపికలు అందజేశారు.ఈ రోజు పదవీ విరమణ పొందిన అధికారులు:ఆర్. శ్రీహరి (ఆర్ఎస్ఐ),బి. భాస్కర్ (ఏఎస్ఐ),కె. రమేష్ (ఏఆర్ఎస్ఐ),సిహెచ్. లక్ష్మయ్య (హెడ్ కానిస్టేబుల్)ఇవాళ పదవీ విరమణ పొందిన అధికారులు కానిస్టేబుళ్లుగా ఎంపికై, అంచెలంచెలుగా పదోన్నతులు పొందుతూ, కుటుంబ సభ్యుల సహకారంతో, ఎటువంటి అనారోగ్య సమస్యలు లేకుండా, సంఘవిద్రోహ శక్తులతో పోరాడి, యాంటీ ఎక్స్ట్రీమిస్ట్ ఆపరేషన్లలో కీలక పాత్ర పోషించారు.అడిషనల్ డీసీపీ శ్రీనివాస్ మాట్లాడుతూ"పోలీసులు గతంలో ఎన్నో క్లిష్ట పరిస్థితుల్లో విధులు నిర్వహించి, ప్రస్తుతం పోలీస్ వ్యవస్థ ప్రశాంతంగా ఉండడానికి ప్రధాన కారణమయ్యారు. పదవీ విరమణ పొందుతున్న అధికారులు సుదీర్ఘ కాలం సేవలందించి, విజయవంతంగా రిటైర్ అవుతున్నారు. ఇకపై కుటుంబ సభ్యులతో ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలి" అని తెలిపారు.అలాగే, కుటుంబ సభ్యుల ప్రోత్సాహం పోలీసు విధుల్లో ముఖ్యమని గుర్తు చేశారు. ఎటువంటి అవసరం వచ్చినా కమీషనరేట్ పోలీస్ వ్యవస్థ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని హామీ ఇచ్చారు.కార్యక్రమంలో పాల్గొన్నవారు:అడిషనల్ డీసీపీ శ్రీనివాస్, ఏఓ శ్రీనివాస్, ఐటీ కోర్ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్ గౌడ్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు దామోదర్, శ్రీనివాస్, వామనమూర్తి, మల్లేశం, సూపరింటెండెంట్లు ఇంద్రసేన రెడ్డి, సందీప్, సిసి హరీష్, పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు బోర్లా కుంట పోచలింగం, స్వామి, పదవీ విరమణ అధికారుల కుటుంబ సభ్యులు తదితరులు.పదవీ విరమణ పొందిన అధికారులను ప్రభుత్వ వాహనంలో ఇంటి వరకు సాగనంపారు.

# భక్తులతో కలిసి పూజలో పాల్గొన్న ఏసీపీ, సీఐలు

గోదావరిఖని, సెప్టెంబర్ 30



(తెలంగాణనేత్రం):
గోదావరిఖని పట్టణంలోని మేదరి బస్తిలో ఏసిపి మడత రమేష్, వన్ టౌన్ సీఐ ఇంద్రసేనారెడ్డి దుర్గామాత ఆలయాన్ని సందర్శించి పూజలో పాల్గొని గణేష్ యువ మిత్ర మండలి ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో గోదావరిఖని పట్టణ అధ్యక్షులు తిప్పారపు శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు సెగ్గం రాజేష్, బొమ్మక రాజేష్ మారంగుల రమేష్, సర్వేష్, నాగరాజు, చేతన్, దుర్గ, కమిటీ సభ్యులు స్థానిక నాయకులు మరియు భక్తులు పాల్గొన్నారు.

# ప్రజల శాంతి, సమృద్ధి కోసం ప్రత్యేక పూజలు

## ఎం.ఎస్. రాజ్ ఠాకూర్



గోదావరిఖని, సెప్టెంబర్ 30 (తెలంగాణనేత్రం):
రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ ,ఆర్ జి -1 ఏరియా వర్క్‌షాప్ ఆలయంలో దుర్గామాత ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. దుర్గాష్టమి సందర్భంగా నిర్వహించిన ఈ శ్రద్ధా పూర్వక కార్యక్రమంలో ఎమ్మెల్యే దుర్గామాతకు ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రజల శాంతి, సమృద్ధి మరియు ప్రాంత అభివృద్ధి కోసం ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే ని ఘనంగా సన్మానించి, దుర్గామాత చిత్రం బహూకరించారు.కార్యక్రమంలో ఆర్ జి-1 జీఎం లలిత్ కుమార్, డిప్యూటీ జీఎం జితేంద్ర సింగ్, ఇతర సింగరేణి అధికారులు, కార్మికులు మరియు అనేక భక్తులు పాల్గొన్నారు. పూజా కార్యక్రమం భక్తిశ్రద్ధలతో, వైభవంగా నిర్వహించబడింది.ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ ప్రజల ఆశీర్వాదాలు, దేవి కృపతో రామగుండం మరింత అభివృద్ధి చెందాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

# స్థానిక అభివృద్ధి, భవిష్యత్తు వ్యూహాలపై హరీష్ రెడ్డి చర్చలు

### మాజీ కార్పొరేటర్ నగునూరి సుమలత-రాజు ను కలిసిన బీఆర్ఎస్ నాయకులు



గోదావరిఖని, సెప్టెంబర్ 30 (తెలంగాణనేత్రం): రామగుండం కార్పొరేషన్ 25వ డివిజన్ మాజీ కార్పొరేటర్ నగునూరి సుమలత-రాజు ను బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వ్యాళ్ల హరీష్ రెడ్డి మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నగునూరి దంపతులు శాలువా కప్పి ఆత్మీయంగా సన్మానించారు.హరీష్ రెడ్డి భవిష్యత్తులో బీఆర్ఎస్ పార్టీ బలోపేతం, స్థానిక ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరడం ఖాయం అని పార్టీ నేతలతో చర్చించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, టీబీజీకెఎస్ కార్మిక నేతలు పాల్గొన్నారు.

# మాడల్ కోడ్ ఎన్నికలు పూర్తి అయ్యే వరకు ఉంటుంది

### -జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



పెద్దపల్లి, సెప్టెంబర్ 30:


మాడల్ కోడ్ పంచాయితీ ఎన్నికలు పూర్తి అయ్యే వరకు ఉంటుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.
మంగళవారం రోజున జిల్లాలోని అన్ని రాజకీయ పార్టీ నాయకులతో కలెక్టరేట్లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ పంచాయతీ ఎన్నికలు పూర్తయ్యే వరకు మాడల్ కోడ్ అమలులో ఉంటుందని, ఫేజ్-2 , ఫేజ్-3 లో మాత్రమే ఎన్నికలు జరుగుతాయని, ఫేజ్ -1 లో ఎన్నికలు జరగవని, అభ్యర్థులు ఏమైనా ప్రకటనలు ఇవ్వాలనుకుంటే సంబంధిత ఆర్డీవోల దగ్గర అనుమతి పొందాలని, ఏమైనా సమస్యలు ఉంటే మండల స్థాయిలో ఎం.పీ.డీ.వో.లను, జిల్లాస్థాయిలో జడ్పీ.సీ.ఈ.ఓ, డి.పి.ఓ.లను సంప్రదించాలని అన్నారు.కార్యక్రమంలో జె.డ్పి సీ.ఈ.ఓ. నరేందర్, డి.పి.ఓ. వీర బుచ్చయ్య, అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు,పాల్గొన్నారు.

# గ్రూప్ 2, 3లో సత్తాచాటిన మహిళా కానిస్టేబుల్



కరీంనగర్,
గ్రూప్ 2, 3లో సత్తాచాటిన మహిళా కానిస్టేబుల్కరీంనగర్ మహిళా కానిస్టేబుల్ శైలుకిరణ్ తాజా గ్రూప్స్ ఫలితాల్లో డిప్యూటీ ఎంఆర్ఎ (గ్రూప్ 2) మరియు సీనియర్ అసిస్టెంట్ (గ్రూప్ 3) పోస్టులకు ఎంపికయ్యారు. ప్రిపరేషన్ సమయంలో తండ్రి మరణించినా, పట్టుదలతో చదువు కొనసాగించి విజయం సాధించారు. ఆమె విజయం పట్ల కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

# రైలు కింద పడి ప్రేమికుడు ఆత్మహత్య



ఛత్తీస్‌గఢ్,

మోసం చేసిన యువతి.. రైలు కింద పడి ప్రేమికుడు ఆత్మహత్యఛత్తీస్‌గఢ్‌లోని బిలాస్‌పూర్‌లో ఓ షాకింగ్ ఘటన చోటుచేసుకుంది. గౌరవ్ సావ్నాని అనే యువకుడు ఉద్యోగం కోసం నోయిడా వెళ్లాడు. అక్కడ షాదీ.కామ్ ద్వారా పరిచయమైన ఓ యువతిని ప్రేమించాడు. కొంతకాలం వీరి ప్రేమ సాఫీగానే సాగింది. అయితే ఆ యువతి గౌరవ్‌పై అత్యాచారం ఆరోపణలు చేసి కేసు నమోదు చేసింది. దీంతో అతడు జైలు శిక్ష అనుభవించి 15 రోజుల క్రితం విడుదలయ్యాడు. ఈ క్రమంలో తీవ్ర మనస్థాపం చెందిన గౌరవ్ రైలు కింద పడి సూసైడ్ చేసుకున్నాడు.

# గొల్లపల్లి గౌడ సంఘం అధ్యక్షులు గా గుండ గంగాధర్ గౌడ్ ఏకగ్రీవ ఎన్నిక

ధర్మపురి, సెప్టెంబర్ 29 : ( తెలంగాణ నేత్రం ప్రతినిధి )



జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం గొల్లపల్లి మండల కేంద్రం లో గౌడ సంఘం అధ్యక్షులు గా గుండ గంగాధర్ గౌడ్ ఏక గ్రీవంగా ఎన్నికయ్యారు. గౌరవ అధ్యక్షులు గా గుండ సాయిలు గౌడ్, ఉపాధ్యక్షులు గా మునిగాల శేఖర్ గౌడ్, కోశాధికారి గుండ తిరుపతి గౌడ్, ప్రధాన కార్యదర్శి కొండ రామచంద్రం గౌడ్ కార్యదర్శి గడ్డం గంగాధర్ గౌడ్, పల్లె నారాయణ గౌడ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా అధ్యక్షులు గా ఎన్ని కైన గుండ గంగాధర్ గౌడ్ మాట్లా డుతూ నా పైన నమ్మకం తో గత 7 సంవత్సరాల నుండి గౌడ సంఘం అధ్యక్షుని పదవి బాధ్యతలు అప్పగిస్తున్న తోటి గౌడ సంఘం పెద్దలకు, సంఘ సభ్యులకు, యువతకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గౌడ సంఘం అభివృద్ధి, హక్కులకై కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో గౌడ సంఘం సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో చోటు సాధించిన లెంకల కుటుంబం



రామగిరి మండలం, సెంటినరీ కాలనీ:
పెద్దపల్లి జిల్లా సెంటినరీ కాలనీకి చెందిన తండ్రి%-%కొడుకులు చరిత్ర సృష్టించారు. మౌంటైనీర్ మాస్టర్ లెంకల వివేకానంద రెడ్డి మరియు ఆయన తండ్రి, ఇంటర్నేషనల్ మౌంటినీర్, గిన్నిస్ వరల్డ్ రికార్డ్ హోల్డర్ లెంకల మహిపాల్ రెడ్డి యూరప్ ఖండంలోనే అత్యంత ఎత్తైన శిఖరం మౌంట్ ఎల్బ్రస్ (5,642 మీటర్లు) ను 2025 ఆగస్టు 3న విజయవంతంగా అధిరోహించారు.ఈ సందర్భంగా వారు "%ూఖఎ చీశ్ శీ ణతీబస్త్రం%" అనే అవగాహన సందేశంతో బ్యానర్‌ను శిఖరంపై ప్రదర్శించారు. తెలంగాణ నుండి మౌంట్ ఎల్బ్రస్‌ను అధిరోహించిన మొట్టమొదటి తండ్రి %-% కొడుకుల జంటగా ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో చోటు సంపాదించారు.జిల్లా కలెక్టర్ స్వయంగా వీరికి ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్ సర్టిఫికేట్ అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ "ఇలాంటి ఎన్నో పర్వతాలను అధిరోహించి జిల్లాకు, రాష్ట్రానికి పేరు ప్రతిష్టలు తీసుకురావాలి" అని ఆశీర్వదించారు.మాస్టర్ వివేకానంద రెడ్డి మాట్లాడుతూ "కలెక్టర్ ప్రోత్సాహంతో మరిన్ని విజయాలు సాధిస్తాను" అని తెలిపారు.ఈ ఘన విజయాన్ని పెద్దపల్లి జిల్లా మార్కెటింగ్ ఆఫీసర్ ప్రవీణ్ రెడ్డి గారితో పాటు పలువురు అధికారులు అభినందించారు.

## దసరా పండుగ ఉత్సవాలు తాత్కాలికంగా వాయిదా

గోదావరిఖని, సెప్టెంబర్ 30 (తెలంగాణనేత్రం):
రామగుండం శాసన సభ్యులు ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ చొరవతో, సింగరేణి సంస్థ చైర్మన్ %ఉ% మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరాం (ఐ.ఆర్.ఎస్) అనుమతితో ఈసారి గోదావరిఖని జవహర్ లాల్ నెహ్రూ స్టేడియం లో “దసరా పండుగా ఉత్సవాలను” అంగరంగ వైభంగా నిర్వహించడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ కార్యక్రమంలో ప్రముఖ సినీ కళాకారుల వినోద కార్యక్రమాలు, గోదావరిఖని పట్టణ ప్రజలు, సింగరేణి ఉద్యోగులు, మహిళలు, పిల్లల సంతోషం కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేయడం జరిగింది. అయితే, గత వారం రోజులుగా ఎడతెరపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలను దృష్టిలో ఉంచుకొని, వాతావరణ పరిస్థితులను పరిశీలించిన పిదప, సురక్షా కారణాల వల్ల, దసరా




ఉత్సవాలను తాత్కాలికంగా వాయిదా వేయడం నిర్ణయించబడింది. ఈ పరిస్థితుల్లో గోదావరిఖని పట్టణ ప్రజలు, సింగరేణి ఉద్యోగులు మరియు ఇతరులు అసౌకర్యానికి గురవకుండా ఈ నిర్ణయం తీసుకోబడింది. ప్రజలు ఈ విషయాన్ని గమనించి సహకరించగలరని కోరుతున్నాము.

## గాదె సుధాకర్ సేవ - గ్రామ భక్తులకు ఆనందం

**భవాని యువసేన ఆధ్వర్యంలో శరన్నవరాత్రి ఉత్సవాలు**

**భక్తి, ఆత్మీయతతో నిండిన ఉత్సవ వాతావరణం**

**ఆకెనపల్లి గ్రామంలో భవాని దీక్షాపరుల ఉత్సాహం**

**భవాని దీక్షాపరులకు అన్నప్రసాదం**

గోదావరిఖని, సెప్టెంబర్ 22 (తెలంగాణనేత్రం):
శ్రీ దుర్గా భవాని యువసేన ఆధ్వర్యంలో జరగుతున్న శ్రీ శరన్నవరాత్రి ఉత్సవాల భాగంగా ఆకెనపల్లి గ్రామంలో దుర్గ భవాని మాత మండపం వద్ద ఈసారి ఘన అన్నదాన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని ఈ సంవత్సరం గాదె సుధాకర్ ఉత్సాహంగా చేపట్టారు. కార్యక్రమంలో భవాని స్వాములు, గ్రామ ప్రజలు, భక్తులు విశేషంగా పాల్గొన్నారు. అన్నప్రసాదం పంపిణీ ద్వారా గ్రామంలోని ప్రతి ఒక్కరికి ఆత్మీయత, సంతోషం, మరియు ఉత్సవ భవనంలో భక్తిశ్రద్ధను ప్రేరేపించడంతో, ఈ కార్యక్రమం మరింత ప్రత్యేకత సంతరించుకుంది. గాదె సుధాకర్ మాట్లాడుతూ.., భవాని మాతకు సేవ చేయడం తనకు గర్వం అని,



భక్తులకు సేవ చేయడం ద్వారా దేవి కృపను పొందగలమని తెలిపారు. భవాని యువసేన, గ్రామ కమిటీ సభ్యులు, మరియు స్థానిక ప్రజల సహకారం ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో కీలకంగా ఉన్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా, ఆకెనపల్లి గ్రామంలో ఉత్సవ వైభవం మరియు భక్తి సాంస్కృతిక సంప్రదాయం మరింత ప్రబలమయ్యింది. భవాని దీక్షాపరుల, భక్తుల ఉత్సాహంతో గ్రామం శ్రద్ధా మరియు ఆత్మీయతతో నిండిన పండుగ వాతావరణాన్ని ఆస్వాదించింది. ఈ ఘన కార్యక్రమం, భవాని మాతకు అంకితభావం మరియు గ్రామ ప్రజల ఆత్మీయతను ప్రతిబింబించే ఘటనా , భవిష్యత్తులో ఇలాంటి మరిన్ని ఉత్సవాలు గ్రామంలో నిర్వహించబడాలని ఆశాభావం వ్యక్తమవుతుంది.

## సద్దుల బతుకమ్మతో ఆడిపాడిన స్త్రీ శక్తి





**పూల వర్షంలో పల్లెలు, పట్టణాల సందడి**

**బతుకమ్మ పాటలతో మార్మోగిన రామగుండం**

**చిన్నారుల నుంచి పెద్దల వరకు పూల హారతి**

**పూలదండల వేదికల చుట్టూ ఉత్సాహపు వలయం**

**బతుకమ్మ పండుగతో పల్లెలకు పూల పరిమళం**

**సాంప్రదాయ గేయాలతో ఉత్సవ వాతావరణం**

**పూల పూదోటలతో ప్రకాశించిన ప్రతి వీధి**



గోదావరిఖని, సెప్టెంబర్ 30(తెలంగాణనేత్రం):
:నవరాత్రి సందడి.. పూల పరిమళం.. సాంప్రదాయ గీతాల నడుమ రామగుండం నియోజకవర్గం అంతా మంగళవారం బతుకమ్మ ఉత్సవాలతో మార్మోగింది. పల్లెలు, పట్టణాలు అన్నీ సద్దుల బతుకమ్మతో కళకళలాడాయి. మహిళలు చిన్నా, పెద్దా అనే తేడా లేకుండా ఉత్సాహంగా ఆడిపాడి బతుకమ్మను సాగనంపారు. పూలదండలతో అలంకరించిన వేదికల చుట్టూ గేయాలు ఆలపిస్తూ, ఆటలు ఆడుతూ ఆరాధన సాగించారు. పరస్పరం తినుబండారాలు మార్చుకుని ఆనందాన్ని పంచుకున్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించగా, పూల పరిమళం, గేయాల మధురధ్వని కలసి వాతావరణాన్ని మంత్ర ముగ్ధంగా మార్చాయి. గోదావరిఖని పట్టణం, రామగుండం కార్పొరేషన్ 48వ డివిజన్, మాతంగి కాలనీ, పొట్టియాల గ్రామం, బాపూజీ నగర్, పద్మావతి కాలనీ తదితర ప్రాంతాల్లో బతుకమ్మలు అంగరంగ వైభవంగా జరిపారు. చిన్నారుల నుంచి యువతుల వరకు అందరూ పాల్గొని సందడి వాతావరణాన్ని సృష్టించారు. భద్రతా




పరంగా రామగుండం పోలీసులు పటిష్టమైన బందోబస్తు కల్పించారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పర్యవేక్షించారు.



## భవాని దీక్షాపరుల సేవలో హరీష్ రెడ్డి

గోదావరిఖని: సెప్టెంబర్ 30 (తెలంగాణనేత్రం):



**రామగుండం భక్తులపై అమ్మవారి ఆశీర్వాదాలు**

**జయదుర్గ ఆలయంలో భవాని దీక్షాపరులకు అన్నప్రసాదం**

జయదుర్గ ఆలయంలో భవాని దీక్ష మాల ధారణ సందర్భంగా స్వాములకు మంగళవారం విహెచ్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు, బీ.ఆర్.ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వ్యాళ్ల హరీష్ రెడ్డి, వ్యాళ్ల శ్రావ్య హరీష్ రెడ్డి దంపతులతో కలిసి అన్నప్రసాద (బిక్ష) వితరణ చేశారు. ఈ సందర్భంగా హరీష్ రెడ్డి మాట్లాడుతూ, రామగుండం నియోజకవర్గంలో దసరా, శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుపుకోవాలని, రాక్షస పాలన సంహారం జరగాలని, భక్తులపై అమ్మ జయదుర్గ అమ్మవారి ఆశీర్వాదాలు ఉండాలని ఆకాంక్షించారు. అమ్మవారి కంకణ దీక్షాపరులు శ్రీ కొప్పుల ఈశ్వర్ గారు భవాని మాల ధారణలో పాల్గొని, గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతంలో జయదుర్గ ఆలయం నిర్మించి, భక్తులకు సేవలు అందిస్తున్నారని హరీష్ రెడ్డి కొనియాడారు. భవాని మాల ధారణలో పాల్గొన్న భవాని దీక్షాపరులకు అన్నప్రసాదం వితరణ చేయడం అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ అంతర్గాం జడ్పీటీసీ అముల నారాయణ, మూల విజయ రెడ్డి, జాహిద్ పాషా, సిగిరి రాము, పోలాడి శ్రీనివాస్ రావు, నడిపెల్లి సాయి, వంశీకృష్ణ, పోయిల రవి, కొండా సురేష్, రవీంద్ర చారి, బొడిగె శ్రీనివాస్, యుగంధర్, మొలుగూరి శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## త్రిశక్తి పీఠం ఆశీస్సులు అందరిపై ఉండాలే

**- గౌరీదేవి అంటేనే అనేక రూపాలకు నిర్ణయకర్త**

**- మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్**

మంథని, సెప్టెంబర్ 30 (తెలంగాణనేత్రం):
త్రిశక్తి పీఠం అమ్మవార్ల ఆశీస్సులు ఈ ప్రాంత ప్రజలపై ఉండాలని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ కోరుకున్నారు. మల్హర్ మండలం వల్లెంకుంట గ్రామంలో కొలువైన జంబూద్వీప శక్తి పీఠపాలిత త్రిశక్తి పీఠ దేవస్థానంను మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్‌తో కలిసి ఆయన దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుమూల ప్రాంతమైన వల్లెంకుంటలో అనేక ఏండ్లుగా త్రిశక్తి పీఠాన్ని ఏర్పాటు చేసుకుని ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ ఈ ప్రాంత ప్రజలకు అనేక సేవలు అందిస్తున్నారని అన్నారు. నవరాత్రోత్సవ సందర్భంగా భవానీ దీక్షలు చేపట్టడం అనవాయితీగా వస్తోందని, అయితే గౌరీమాతను పూజించడం మన తెలంగాణ ప్రాంతంలో గొప్ప సంప్రదాయమన్నారు. గౌరీ మాత అంటేనే అనేక రూపాలకు నిర్ణయకర్త అని, అలాంటీ దేవతల శక్తి పీఠం గొప్పగా నిర్వహిస్తున్నారని తెలిసి తాము వచ్చి దర్శించుకున్నామని, దర్శనం



తర్వాత గొప్ప అనుభూతి కలిగిందని ఆయన తెలిపారు. అనంతరం మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ మాట్లాడుతూ జంబూద్వీప శక్తి పీఠం ద్వారా అర్చకులు సతీష్ గొప్పగా కార్యక్రమాలను నిర్వహిస్తూ అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకునే అవకాశం కల్పించారని అన్నారు. ప్రజలకు దేవుడికి అనుసంధాన కర్తగా ఉంటూ గొప్ప ఫలితాలు వచ్చేలా పూజలు నిర్వహించాలని ఆయన ఆకాంక్షించారు. దుర్గామాత తొమ్మిది రోజుల ఉపవాస దీక్షను చేపట్టిన మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ శక్తిపీఠం గురించి తెలుసుకుని అమ్మవార్లను దర్శించుకునేందుకు రావడం సంతోషంగా ఉందన్నారు. శక్తి పీఠం కృపాకటాక్షాలు ఈ ప్రాంత ప్రజలపై ఎల్లప్పుడు ఉండాలని ఆయన ఈ సందర్భంగా వేడుకుంటున్నట్లు తెలిపారు.

## దుర్గాదేవి మండపాలను సందర్శించిన ఎమ్మెల్యే విజయరమణ రావు

పెద్దపల్లి, సెప్టెంబర్–30:(తెలంగాణనేత్రం):



దేవినవరాత్రుల ఉత్సవాలను పురస్కరించుకొని మంగళవారం రోజున పెద్దపల్లి మండలంలోని చీకురాయి గ్రామంలో మరియు పట్టణ కేంద్రంలో పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన దుర్గామాత మండల వద్ద అమ్మర్లకు ప్రత్యేక పూజలు నిర్వహించిన తదుపరి పెద్దపల్లి పట్టణంలో త్రిశుల్ యూత్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గంగహారతి మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న గౌరవ పెద్దపల్లి శాసనసభ్యులు శ్రీ.చింతకుంట విజయరమణ రావు తదుపరి దుర్గామాత మండపల నిర్వాహకులు ఎమ్మెల్యే విజయరమణ రావు ని ఘనంగా సత్కారించారు.
ఈ కార్యక్రమంలో భవానీ దీక్షాపరులు, భక్తులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ క్రీడలను ప్రోత్సహించాలి...

**- నాయకుల మెప్పు కోసం క్రీడల నిర్వహించద్దు**

**- క్రీడాకారులు ఓటమిని స్పిరిట్‌గా తీసుకోవాలి**

**- మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్**

మంథని, సెప్టెంబర్ 30 (తెలంగాణనేత్రం):
గ్రామీణ క్రీడలను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని, ఈ క్రీడల ద్వారా గ్రామాల్లో స్నేహపూరిత వాతావరణం నెలకొంటుందని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. మల్హర్ మండలం తాడిచర్ల గ్రామంలో రామిడి రవి జ్ఞాపకార్థంగా నిర్వహించిన ఓపెన్ కబడ్డీ టోర్నమెంట్‌లో విజేతలకు ఆయన బహుమతులు అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంతంలో జన్మించిన రామిడి రవి చిన్న వయసులోనే రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం బాధాకరమన్నారు. అయితే తన మేనమామ జ్ఞాపకార్థంగా ఆయన మేనల్లుడు సుంకరి సాయి క్రీడా పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఇన్నేండ్లుగా నాయకుల మెప్పు కోసం అనేక




మంది గ్రామీణ క్రీడలు నిర్వహిస్తుంటారని, అలాంటి సంస్కృతిని విడనాడాలని, మన తల్లిదండ్రుల పేరుతో వారి జ్ఞాపకార్థంగా క్రీడాపోటీలు నిర్వహిస్తే బాగుంటుందని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. క్రీడా పోటీల్లో గెలుపు ఓటమిలు సహజమని, ఓటమిని ఒక స్పిరిట్‌గా తీసుకుని గెలుపుకు ప్రయత్నం చేయాలని, అలాగే గెలిచిన క్రీడాకారులు మరింత ముందుకు వెళ్లాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం ప్రథమ బహుమతి సాధించిన వల్లెంకుంట, రెండో బహుమతి సాధించిన కిషన్‌రావుపల్లి క్రీడాకారులకు బహుమతులు అందజేశారు.

Printed published and THUDI NAGARAJU printed at YESHASHWIN printers,D.NO.2-5-1/1 GHANDHI NAGAR, GODAVARIKHANI, peddapalli district,,,505209, TELANGANA, published at D.NO.,7-3-34, janagam, Village , govt HOSPITAL LINE, GODAVARIKHANI TOWN,Ramagundam, mandal , peddapalli district T.S.505209,Editor :THUDI NAGARAJU,TELTEL 2023/88263, email :Nagaraju.thudi@gmail.com,cell8985557050